# హజ్ గైడు – 2. ప్రయాణ సన్నాహం

﴾ دليل الحاج -2 : السفر الحج ﴿

[ తెలుగు – Telugu – تلغو ]

dalil-alhaj.com

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షైఖ్ నజీర్ అహ్మద్

islamhouse.com

2009 - 1430

# ﴿ دليل الحاج - 2 : السفر الحج ﴾

« باللغة التلغو »

dalil-alhaj.com

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

islamhouse.com

2009 - 1430

# హజ్ గైడు – 2. ప్రయాణ సన్నాహం

## అల్లాహ్ యొక్క పవిత్ర కాబాగృహం వైపు దారిచూపే
## హజ్ యాత్రికుని మార్గదర్శకత్వపు గైడు



### హజ్ యాత్ర తయారీ ఎలా చేయాలి?

హజ్ యాత్ర కొరకు బయలు దేరటానికి ముందే క్రింది వాటిని పూర్తి చేయవలసి ఉన్నది:

1. పశ్చాత్తాప పడటం - అన్ని తప్పుల నుండి మరియు అన్ని పాపాల నుండి తౌబా చేసుకుని అంటే పశ్చత్తాప పడి, అల్లాహ్ ను క్షమాపణ వేడుకోవటం.

2. న్యాయంగా వ్యవహారించడం, ఇతరులకు బాకీ ఉన్నవన్నీ వారికి వాపసు చేసివేయటం.
3. ధర్మసమ్మతమైన మార్గాల ద్వారా హజ్ ఖర్చులకు అవసరమైన ధనాన్ని సమకూర్చుకోవటం.

4. దానధర్మాలు మరియు మంచి పనులు చేయటంలో నిస్వార్థంగా సహాయసహకారాలందించే తోటి ప్రయాణికుడిని వెతుక్కోవటం.

5. క్రింది వాటి గురించి స్వయంగా తీర్మానించుకోవటం:

- ఇక ఎప్పుడూ తప్పులు, పాపాలు చేయను.
- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతులకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తాను.
- అల్లాహ్ ను ప్రశన్నం చేసుకునే సంకల్పంతో, ఈ హజ్ ను త్రికరణ శుద్ధితో ఆయనకు సమర్పించుకుంటాను.
- కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించుట కొరకు స్వయంగా అంకితం చేసుకుంటాను.

- ఇతరులతో వాదించటం, తర్కించటం, జగడమాడటం, పోట్లాడటం, కలహాలాడటం, విరోధించటం వంటివి చేయను.

## ప్రయాణ ఆరంభంలో చేయవలసిన పనులు మరియు ప్రార్థనలు :

- యాత్రికుడు హజ్ ప్రయాణానికి బయలుదేరే ముందు తన కుటుంబానికి, బంధువులకు మరియు స్నేహితులకు వీడుకోలు చెప్పటం ఒక సున్నత్.
- వెనుక వదులి వెళ్ళుతున్న వారితో హజ్ యాత్రికుడు ఇలా పలకవలెను: (నేను మిమ్మల్ని అల్లాహ్ సంరక్షణలో వదిలి వెళ్ళుతున్నాను మరియు అల్లాహ్ పై నమ్మకం ఎన్నడూ వమ్ముకాదు).
- దానికి బదులుగా స్థానికుడు హజ్ యాత్రికునితో ఇలా పలుకవలెను: (నేను నీ ధర్మాన్ని, నీ విశ్వాసాన్ని మరియు నీ పనుల ప్రతిఫలాన్ని అల్లాహ్ యొక్క నమ్మకంలో ఉంచుతున్నాను. నీవు అల్లాహ్ భద్రతలో మరియు సంరక్షణలో ముందుకు సాగిపో! అల్లాహ్ నీలో తన పట్ల భయభక్తులను నింపుగాక, నీ పాపాలను, తప్పులను క్షమించుగాక మరియు నీవెక్కడున్నా నీకు సకల సౌకర్యాలు సమకూర్చుగాక).
- బయలుదేరడానికి ముందు యాత్ర సాఫల్యం కొరకు రెండు రకాతుల సున్నత్ నమాజు చదవటం మంచిది. సూరహ్ ఫాతిహ్ పఠించిన తరువాత మొదటి రకాతులో సూరహ్ అల్ కాఫిరూన్ మరియు రెండవ రకాతులో సూరహ్ అల్ ఇఖ్లాస్ పఠించవలెను.
- నమాజు పూర్తయిన తరువతా ఆయతుల్ కుర్సీ పఠించవలెను.
- హజ్ యాత్రికుడు ఇంటిని విడిచిపెట్టేటప్పుడు ఇలా పలుకవలెను: (బిస్మిల్లాహ్ – అల్లాహ్ పేరుతో. నేను నా నమ్మకాన్ని అల్లాహ్ పైనే ఉంచుతున్నాను. అల్లాహ్ తప్ప సర్వశక్తుడు మరియు సమర్థుడు ఇంకెవ్వరూ లేరు. ఓ అల్లాహ్ ! మార్గభ్రష్టత్వం, అపమార్గం, దారి తప్పిపోవడం నుండి - స్వయంగా నాద్వారా లేక ఇతరుల ద్వారా నష్టపోవటం నుండి - అన్యాయం, దౌర్జన్యం, హింస స్వయంగా చేయటం లేక వాటికి గురికావటం నుండి - నాలోని మరియు ఇతరులలోని అజ్ఞానం, దుర్బుద్ధి, మూర్ఖత్వం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.
- హజ్ యాత్రికుడు మూడు సార్లు అల్లాహు అక్బర్ అని తక్బీర్ పలుకవలెను: ఆ తరువాత ఇలా పలుకవలెను: (ఆయన ఎంత పరిపూర్ణుడు, మేము స్వయంగా దీనిని పొందగలిగే స్థితిలో లేకపోయినా ఆయన దీనిని (ఈ వాహనాన్ని) ఆయన మా సేవలో ఉంచాడు, మరియు మా ప్రభువు వైపునకే మా అంతిమ గమ్యం. ఓ అల్లాహ్, మా ఈ ప్రయాణంలో పుణ్యాలు మరియు నీ పట్ల భయభక్తులు ప్రసాదించమని

వేడుకుంటున్నాము. మరియు నిన్ను ప్రశన్నం చేసే పుణ్యకార్యాలు, ఆచరణలు కోరుచున్నాము. ఓ అల్లాహ్! మా ప్రయాణంలో సౌకర్యాన్ని సమకూర్చు. దీని దూరాన్ని వేగంగా, త్వరగా పూర్తి చేయించు. ఓ అల్లాహ్, ప్రయాణంలో నీవే సహవాసివి మరియు కుటుంబ సంరక్షకుడివి. ఓ అల్లాహ్, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందుల నుండి, కష్టాల నుండి, ఆలోచనలు మార్పుచెందటం నుండి, దువస్థ మరియు క్లిష్టపరిస్థితుల నుండి నీ శరణు వేడుకుంటున్నాను. ధనసంపదల నుండి మరియు కుటుంబ సభ్యుల నుండి వచ్చే దుష్పరిణామాల నుండి నీ శరణు వేడుకుంటున్నాను).

- ఆ తరువాత ఆయతల్ కుర్సీ, సూరహ్ అల్ ఇఖ్లాస్, సూరహ్ అల్ ఫలఖ్ మరియు సూరహ్ అన్నాస్ పఠించవలెను.